సివిల్ సర్వీసెస్ శిక్షణపై అవగాహన

కమాన్‌చౌరస్తా, ఫిబ్రవరి 25: జిల్లా కేంద్రంలోని నారాయణ జూనియర్ కళాశాలలో సివిల్ సర్వీసెస్ శిక్షణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కరీంనగర్ జూనియర్ సివిల్ జడ్జి దామెర్ల ప్రీతి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఆత్మ నిబ్బరంతో కష్టపడి చదివితే ప్రతి విద్యార్థి అనతి కాలంలో అనుకున్న లక్ష్యం సాధించగలుగుతారని సూచించారు. కార్యక్రమంలో నారాయణ సివిల్స్ అకాడమీ డీన్ మనోజ్ కుమార్, ఏజీఎం సింగారెడ్డి, ప్రిన్సిపాల్ మంజులారెడ్డి, కరీంనగర్ నారాయణ జూనియర్ కళాశాల ఏజీఎం తిరుపతి, అసోసియేట్ డీన్ రమేశ్ రెడ్డి, ప్రిన్సిపాల్ ఆర్ సీతారామరాజు, నారాయణ ఉన్నత పాఠశాల ప్రిన్సిపాల్ భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేయాలి

హుజూరాబాద్ టౌన్, ఫిబ్రవరి 25: ఇచ్చిన హామీలు అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తున్నదని బీఆర్ఎస్‌వై రాష్ట్ర కార్యదర్శి రావుల రాజలింగారెడ్డి విమర్శించారు. ఆదివారం హుజూరాబాద్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు హామీల్లో కేవలం మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం ఒక్కటే అమల్లోకి వచ్చిందని, మిగిలిన వాటిని ఈ నెలాఖరులోగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే యాసంగి పంటలు పూర్తిగా ఎండిపోక ముందే కాల్వల ద్వారా చెరువులు నింపి రైతులను ఆదుకోవాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఉన్నచోట ప్రొటోకాల్ అమలు చేయకుండా ప్రజాస్వామ్య వ్యవస్థకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నదని విమర్శించారు.

'జర్నలిస్టులపై దాడులకు ఖండన'

హుజూరాబాద్‌టౌన్, ఫిబ్రవరి25: తెలంగాణలో జర్నలిస్టులపై దాడులను ఖండిస్తున్నామని కాంగ్రెస్ హుజూరాబాద్ పట్టణాధ్యక్షుడు ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రజా సమస్యలపై స్పందించే జర్నలిస్టులపై దాడులు చేసే సంఘ విద్రోహులను గుర్తించి శిక్షించాలని ప్రభుత్వాన్ని కోరారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★హైదరాబాద్‌లో అర్జెంటుగా కొండాపూర్‌కి సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. మంచి జీతం, భోజనం, వసతి కలదు. సంప్ర: 9392663777, 9246663777, 9290003999.
NT-313897-All
WANTED
★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. Ph: 9640468899 / 9640258899.
NT-319443-All
PLOT FOR SALE
★హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, కోహెడ, బాటసింగారం, శ్రీమిత్ర, జనచైతన్య, మౌంట్ ఒపేర, గ్రీన్ సిటీ, సుచిరిండియాలో ప్లాట్లు కొనబడును. నో Brokrs. 9553973999 / 6303049720.
NT-313892
FINANCIAL SERVICES
★రుణాలు, వ్యక్తిగత, వ్యవసాయ, వ్యాపార రుణం, అతి తక్కువ వడ్డీ రేటుతో, సిబిల్ అవసరం లేదు! NPA కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. ఏజెంట్స్ కావలెను. నొవా ఫైనాన్స్. ఫోన్: 7696660523.
NT-311956-All
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
Classified Ads
నమస్తే తెలంగాణ
4 లైన్లకు 200/-
50/- అదనం
3+1
GST 5% వర్తింపు
Cell: 91827 77571
91827 77194

గంగా పరమేశ్వరుల కల్యాణం జరిపిస్తున్న అర్చకుడు

ఆలయంలో పూజలు చేస్తున్న మేయర్ సునీల్‌రావు తదితరులు

ఘనంగా గంగా పరమేశ్వరుల కల్యాణం

- ఆలయంలో పూజలు చేసిన ప్రజాప్రతినిధులు, గంగపుత్ర కులస్తులు

కమాన్‌చౌరస్తా, ఫిబ్రవరి 25: జిల్లా కేంద్రంలోని మానేరు తీరంలో గల దేవుళ్లపురి గంగామాత ఆలయంలో ఆదివారం గంగా పరమేశ్వరుల కల్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. అంతకుముందు గంగపుత్ర మహిళలు నెత్తిన బోనాలతో ఊరేగింపుగా ఆలయానికి తరలివచ్చారు. ఆలయంలో పూజలు చేసి, మొక్కులు చెల్లించుకున్నారు. ఈ వేడుకలకు ముఖ్యఅతిథులుగా మేయర్ యాదగిరి సునీల్ రావు, ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ హాజరయ్యారు. ఆలయంలో అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. వేడుకల్లో తెలంగాణ బెస్త గంగపుత్ర సంఘం జిల్లా అధ్యక్షుడు కూర ధర్మరాజు, కార్యనిర్వాహక అధ్యక్షుడు దోలి రాజన్న, ఆలయ కమిటీ అధ్యక్షుడు శేర్వ లక్ష్మీనారాయణ, మాజీ మేయర్ డీ శంకర్, ఆప్కాబ్ మాజీ చైర్మన్ చేతి ధర్మయ్య, కార్పొరేటర్లు ఆకుల నర్మద-నర్సయ్య, తోట రాములు, దిండిగాల మహేశ్, పెద్దపల్లి జితేందర్, చొప్పరి జయశ్రీ-వేణు, కాసర్ల ఆనంద్, గడప సత్యనారాయణ, సంజీవరాజ్, ఆంజనేయులు, గడప శ్రీనివాస్, నరాల శంకర్, నాగుల కిషన్, కూర పురుషోత్తం, మర్రి జనార్దన్, చల్లూరి సత్యనారాయణ, చల్లూరు మదనయ్య, పాక పావన కృష్ణ, పద్మ, కనకరాజు, పారుపల్లి వాసు, డొలి రంగన్న, కట్కూరి ధర్మయ్య, గంగపుత్ర కులస్తులు, తదితరులు పాల్గొన్నారు.

శంకరపట్నం: మత్స్యగిరీంద్రస్వామి ఆలయంలో క్యూలో భక్తులు

శంకరపట్నం: స్వామి వారికి చక్రస్నానం చేయిస్తున్న వేద పండితులు, తిలకిస్తున్న భక్తులు

వైభవంగా మత్స్యగిరీంద్రుడి బ్రహ్మోత్సవాలు

శంకరపట్నం, ఫిబ్రవరి 25: కొత్తగట్టు శ్రీమత్స్యగిరీంద్రస్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా ఆదివారం శ్రీనీలాదేవీ, భూదేవీ సమేత శ్రీమత్స్యగిరీంద్రస్వామి దర్శనానికి భక్తులు పోటెత్తారు. క్యూలో బారులు తీరారు. వేద పండితులు ఉదయం పవిత్ర పుష్కరిణిలో స్వామి వారికి చక్రస్నానం చేయించారు. ప్రత్యేక పూజలు చేశారు. మధ్యాహ్నం మహాపూర్ణాహుతి అనంతరం నాకబలి నిర్వహించారు. ఈ సందర్భంగా వేదికను తీరొక్క అందమైన పుష్పాలతో శోభాయమానంగా అలంకరించారు. భక్తులు పుష్కరిణిలో పవిత్ర స్నానాలు ఆచరించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ మల్లారెడ్డి, ఈవో సుధాకర్, డైరెక్టర్లు, భక్తులు పాల్గొన్నారు.

సైదాపూర్, ఫిబ్రవరి 25: వెన్నంపల్లిలో స్వయంభూ మత్స్యగిరీంద్రస్వామి జాతర ఉత్సవాల్లో భాగంగా ఆదివారం స్వామివారికి చక్రస్నానం వైభవంగా జరిగింది. అనంతరం అర్చకులు నాకబలి, తదితర పూజలు నిర్వహించారు. ఈ వేడుకను తిలకించేందుకు వివిధ గ్రామాల నుంచి భక్తులు తరలివచ్చారు.

ప్రతిష్ఠాపనోత్సవాలకు హాజరైన ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి



బొడ్రాయి ప్రతిష్ఠాపనలో మొక్కులు చెల్లిస్తున్న ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి

వీణవంక, ఫిబ్రవరి 25: బ్రాహ్మణపల్లి గ్రామంలో జరుగుతున్న శ్రీ భూలక్ష్మీ, మహాలక్ష్మీ, బొడ్రాయి ప్రతిష్ఠాపనోత్సవాలకు ఆదివారం హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఉత్సవ కమిటీ సభ్యులకు తనవంతు విరాళంగా రూ.2 లక్షలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే ఆలయాలకు పూర్వ వైభవం వచ్చిందన్నారు. గ్రామంలోని ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని బొడ్రాయి ప్రతిష్ఠాపనోత్సవాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రముఖ వేదపండితుడు గూడ జగదీశ్వరశర్మ ఆధ్వర్యంలో రెండో రోజు బొడ్రాయి ప్రతిష్ఠాపనోత్సవాలు వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ప్రసన్న, టీపీసీసీ మెంబర్ భగవాన్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

సమ్మేళనంలో ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు

గన్నేరువరం, ఫిబ్రవరి 25: మండల కేంద్రంలోని విజ్ఞాన్ కాన్వెంట్ హైస్కూల్‌లో ఆదివారం పూర్వ విద్యార్థుల (2008-09 ఏడో తరగతి బ్యాచ్) ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. అనంతరం ఉపాధ్యాయులను సన్మానించారు. కరస్పాండెంట్ భాను చైతన్య, ఉపసర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సంత్ రవిదాస్ జయంతి వేడుకలు

సంత్ రవిదాస్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ రాజశేఖర్, నాయకులు

కార్పొరేషన్, ఫిబ్రవరి 25: తెలంగాణ సాహితీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రేకుర్తిలోని భవనంలో సంత్ రవిదాస్ జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. సంత్ రవిదాస్ చిత్రపటానికి కార్పొరేటర్ ఎడుర్ల రాజశేఖర్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సాహితీ సభ్యులు లక్ష్మీనారాయణ, రాజశేఖర్ రెడ్డి, సదానందం, గిరిధర్‌రావు, బిరుదుల ప్రవీణ్, దేవదాస్, మాచర్ల కిశోర్ గౌడ్, మహంకాళి ఎల్లయ్య, కిశోర్, లక్ష్మీనారాయణ, పద్మ, లత తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్య పనులు

చిగురుమామిడి, ఫిబ్రవరి 25: మండలంలోని పలు గ్రామాల్లో గ్రామపంచాయతీ సిబ్బంది ఆదివారం పారిశుధ్య పనులు నిర్వహించారు. రోడ్లపై, మురుగు కాల్వల్లో పేరుకుపోయిన చెత్తను తొలగించారు. గ్రామపంచాయతీ ట్రాక్టర్ ద్వారా డంప్ యార్డ్‌కు తరలించారు. దోమల నివారణకు పలు ప్రదేశాల్లో బ్లీచింగ్ చల్లారు. పరిశుభ్రత పాటిస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సిబ్బంది గ్రామస్తులకు సూచించారు.

ఖాదీ వస్త్రాల కొనుగోళ్లపై ప్రత్యేక తగ్గింపు

హౌసింగ్‌బోర్డుకాలనీ, ఫిబ్రవరి 25: మహాశివరాత్రి, హోలీ పండుగ సందర్భంగా కరీంనగర్‌లోని కమాన్ నుంచి రూరల్ పోలీస్ స్టేషన్ రోడ్డులో గల మెట్‌పల్లి ఖాదీ భవన్‌లో వచ్చే నెల 30 వరకు ఖాదీ వస్త్రాల కొనుగోళ్లపై 40 శాతం ప్రత్యేక తగ్గింపు ఇస్తున్నట్లు సంస్థ చైర్మన్ కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, ఖాదీ భవన్ మేనేజర్ భిక్షపతి ఆదివారం సంయుక్త ప్రకటనలో తెలిపారు. ప్రతి ఒక్కరూ ఖాదీ వస్త్రాలను ధరించి నేత కార్మికులకు ఉపాధి కల్పించాలని కోరారు.

28న సంఘీభావ ర్యాలీ

కలెక్టరేట్, ఫిబ్రవరి 25: ఢిల్లీ శివారులో రైతులు కొనసాగిస్తున్న ఉద్యమానికి మద్దతుగా ఈనెల 28న జిల్లా కేంద్రంలో సంఘీభావ ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలంగాణ రైతుల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్‌రావు ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని అన్ని రైతు సంఘాల సహకారంతో కోర్టు చౌరస్తా నుంచి కలెక్టరేట్ వరకు భారీ ర్యాలీ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

సొసైటీల అభివృద్ధికి కృషి

- మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ
- సొసైటీ కార్యాలయ భవనం, గోదాములు ప్రారంభం

మాట్లాడుతున్న ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ

తిమ్మాపూర్, ఫిబ్రవరి25: ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తున్నదని మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ స్పష్టం చేశారు. ఆదివారం నుస్తులాపూర్ గ్రామంలోని సొసైటీ కార్యాలయ భవనం, గోదాములను ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, కేంద్రంలో మోదీ ప్రభుత్వం వచ్చాక బ్యాంకులను అస్తవ్యస్తం చేశారని, ఎగవేత దారులకు మోదీ అండగా నిలిచారని ఆరోపించారు. అలాంటి బ్యాంకుల్లో మన నగదు డిపాజిట్ చేస్తే మన డబ్బు కూడా పోతుందని, రైతులు సొసైటీలోనే డిపాజిట్ చేసుకోవాలని సూచించారు. దీనివల్ల సొసైటీ అభివృద్ధి చెందుతుందన్నారు. త్వరలో ఆరు గ్యారెంటీల్లో భాగంగా మరో రెండింటిని ప్రియాంక గాంధీ చేతుల మీదుగా అమలు చేస్తామని చెప్పారు. సొసైటీని అభివృద్ధి చేసిన నుస్తులాపూర్ సొసైటీ చైర్మన్ గుజ్జుల రవీందర్ రెడ్డిని ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో డీసీవో రామానుజాచార్యులు, కేడీసీసీబీ సీఈవో సత్యనారాయణ, విలేజ్ స్పెషల్ ఆఫీసర్ సురేందర్ రెడ్డి, సొసైటీ మాజీ చైర్మన్ కోటి, సీఈవో ఆంజనేయులు, కేడీసీసీబీ మేనేజర్ గౌతమి, నాయకులు గుజ్జుల ప్రణీత్ రెడ్డి, కొత్త తిరుపతి రెడ్డి, మోరపల్లి రమణారెడ్డి, ఎస్ఎల్ గౌడ్, ఎల్కపల్లి సంపత్, చిరంజీవి, పాలకవర్గ సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

పోలంపల్లి రూపురేఖలు మారుస్త

పోలంపల్లికి ప్రత్యేక నిధులు కేటాయించి గ్రామ రూపురేఖలు మారుస్తానని ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ హామీ ఇచ్చారు. గ్రామంలో రూ.3 లక్షల నిధులతో ఏర్పాటు చేసిన వీధి లైట్లను ఆదివారం సాయంత్రం ఆయన ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే మాట్లాడారు. ఈ సందర్భంగా మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించారు. ఎంపీడీవో విజయ్ కుమార్, ఎంపీటీసీ బండారి రమేశ్, నాయకులు మోరపల్లి రమణారెడ్డి, బుడిగ కొండయ్య, కొత్త తిరుపతిరెడ్డి, మల్లేశం, కార్యకర్తలు పాల్గొన్నారు.

'రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలి'

మానకొండూర్ రూరల్, ఫిబ్రవరి 25: కొండపల్కల గ్రామంలోని సమస్యలను పరిష్కరించడంతో పాటు చెంజర్ల నుంచి పచ్చునూర్ వరకు రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలని బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి రంగు సంపత్ గౌడ్ ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు ఆదివారం రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం సమర్పించారు. అనంతరం రంగు సంపత్ గౌడ్ మాట్లాడుతూ, రోడ్డు బాగాలేక ప్రయాణికులు అనేక ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసి డబుల్ రోడ్డు పనులు చేపట్టాలని కోరారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ధర్నా చేస్తామని హెచ్చరించారు. ఆయన వెంట నాయకులు తిరుపతి గౌడ్, ప్రభాకర్, భానుచందర్, రాజుగౌడ్ తదితరులున్నారు.

సత్యలక్ష్మీమాత ఊరేగింపు

గన్నేరువరం, ఫిబ్రవరి 25: మండలకేంద్రంలోని సత్యలక్ష్మీమాత చతుర్థ వార్షిక మహోత్సవం సందర్భంగా ఆదివారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో గ్రామంలో అమ్మవారి ఊరేగింపు వైభవంగా నిర్వహించారు. అంతకుముందు ఉత్సవమూర్తికి ఫలపంచామృతాలతో విశేష అభిషేకం, తదితర పూజా కార్యక్రమాలు జరిపించారు. భక్తులకు తీర్థప్రసాదాలు వితరణ చేశారు. అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

ఉద్యోగ నియామకాలు చేపట్టాలి

హౌసింగ్‌బోర్డుకాలనీ, ఫిబ్రవరి 25: ముంపు గ్రామాల నిర్వాసితులకు జీవో 98 ప్రకారం ఉద్యోగ నియామకాలు చేపట్టాలని ముంపు గ్రామాల నిర్వాసితుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు ఉప్పులేటి లక్ష్మణ్ డిమాండ్ చేశారు. నగరంలో ఆదివారం నిర్వహించిన సంఘం జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉద్యోగ సాధన కమిటీ సభ్యులంతా సోమవారం ఉదయం హైదరాబాద్‌లో సీఎం, సీఎస్, సంబంధిత మంత్రులను కలిసి వినతి పత్రం అందజేయనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో టీ ప్రవీణ్, కుంట కరుణాకర్, శ్రీనివాస్, అనిల్, టీవీ స్వామి, కే లచ్చయ్య, తుల్ల రాజు, శ్రీకాంత్, వెన్నం వేణుగోపాల్, రవీందర్, రాజు పాల్గొన్నారు.

చెరువులో శ్రమదానం

గంగాధర, ఫిబ్రవరి 25: ఇస్లాంపూర్ సంత్ నిరంకార్ బాబా ఆశ్రమం సెక్టార్ ఇన్‌చార్జి సామల నారాయణ ఆధ్వర్యంలో ఆదివారం సమిలికొండ చెరువులో శ్రమదానం చేశారు. సంత్ నిరంకార్ బాబా జయంతి సందర్భంగా ఈ కార్యక్రమం చేపట్టారు. చెరువులో చెత్త, పిచ్చి మొక్కలను తొలగించారు. ఆశ్రమం నిర్వాహకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

గంగాధర, ఫిబ్రవరి 25: కొండన్నపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని న్యాలకొండన్నపల్లికి చెందిన జంగపెల్లి రాజయ్య ఇటీవల మృతి చెందగా, ఆదివారం బాధిత కుటుంబాన్ని మాజీ సర్పంచ్ రేండ్ల జమునాశ్రీనివాస్ పరామర్శించారు. రూ.3 వేలు, 25 కిలోల బియ్యం అందజేశారు.

ఏర్పాట్లను పరిశీలిస్తున్న గిరిజన సంఘాల నాయకులు

విజయవంతం చేయాలి

తెలంగాణచౌక్/కార్పొరేషన్/కొత్తపల్లి, ఫిబ్రవరి 25: నగరంలోని సప్తగిరికాలనీలో ఈనెల 27న సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను నిర్వహించనున్నట్లు గిరిజన నాయకుడు భూక్యా తిరుపతి నాయక్ తెలిపారు. జయంతి వేడుకల ఏర్పాట్లను ఆదివారం ఆయన సంఘం నాయకులతో కలిసి పరిశీలించారు. ఈసందర్భంగా తిరుపతి నాయక్ మాట్లాడుతూ, సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలకు ముఖ్యఅతిథులుగా ఎమ్మెల్యే గంగుల కమలాకర్, బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి ఎల్ రూప్‌సింగ్, మేయర్ సునీల్‌రావు, డిప్యూటీ మేయర్ చల్ల స్వరూపారాణి-హరిశంకర్, కార్పొరేటర్లు హాజరవుతారని పేర్కొన్నారు. గిరిజనులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు బిచ్చానాయక్, బానోతు శ్రావణ్, తిరుపతి నాయక్, నరసింహనాయక్, శ్రీనివాస్ నాయక్ పాల్గొన్నారు.

హోమంలో పాల్గొన్న జంటలు

భక్తిశ్రద్ధలతో హోమం

శంకరపట్నం, ఫిబ్రవరి 25: మొలంగూర్ వీరభద్రస్వామి ఆలయంలో నూతన ధ్వజస్తంభ ప్రతిష్ఠాపనలో భాగంగా ఆదివారం భక్తిశ్రద్ధలతో హోమం నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితుడు గంగాధర్ పర్యవేక్షణలో అర్చకులు ధాన్యాధివాసం, తదితర క్రతువులు జరిపించారు. హోమ క్రతువులో గ్రామానికి చెందిన దంపతులు పాల్గొన్నారు.

సామాజిక కార్యకర్తకు అభినందన

హుజూరాబాద్ టౌన్, ఫిబ్రవరి25: మాజీ ప్రధాని పీవీ నరసింహారావుకు భారతరత్న ఇవ్వాలని వంగర నుంచి ఢిల్లీ వరకు సైకిల్ యాత్ర చేసిన సామాజిక కార్యకర్త, పీవీ నరసింహారావు సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు పిడిశెట్టి రాజును మాజీ ఎంపీ కెప్టెన్ లక్ష్మీకాంతారావు ఆదివారం సింగాపురంలోని నివాసంలో అభినందించారు. పీవీకి భారత రత్న కోసం చేపట్టిన ఇరవై ఏళ్ల సుదీర్ఘ ఉద్యమం ఫలించడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానని రాజు తన సంతోషాన్ని కెప్టెన్‌తో పంచుకున్నాడు.

9న కామధేను సూపర్‌బజార్ వార్షిక సమావేశం

హౌసింగ్‌బోర్డుకాలనీ, ఫిబ్రవరి 25: ది కరీంనగర్ జిల్లా సహకార కేంద్ర వినిమయ దారుల స్టోర్స్ లిమిటెడ్ (కామధేను సూపర్ బజార్) వార్షిక మహాసభ సమావేశం వచ్చే నెల 9న ఉదయం 11.30 గంటలకు స్థానిక స్టోర్స్ ఆవరణలో సంఘం అధ్యక్షుడు ఎం సత్యనారాయణ అధ్యక్షతన నిర్వహించనున్నట్లు బిజినెస్ మేనేజర్ ఈ వెంకటరాంరెడ్డి తెలిపారు. ఈ సమావేశానికి సభ్యులందరూ సకాలంలో హాజరుకావాలని కోరారు.

మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు హర్షణీయం

కొత్తపల్లి, ఫిబ్రవరి 25: జీవో 317 అమలు చేయడం ద్వారా ఉద్యోగుల విభజనలో ఏర్పడిన సమస్యలను అధ్యయనం చేసి పరిష్కారాలను చూపేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేయడం హర్షణీయమని టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దారం శ్రీనివాస్‌రెడ్డి, సంగెం లక్ష్మణ్‌రావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అధ్యక్షతన ఏర్పాటు చేసిన మంత్రివర్గ ఉపసంఘంలో మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్‌ను సభ్యులుగా ఉండడాన్ని స్వాగతిస్తున్నట్లు తెలిపారు.

బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలి

హుజూరాబాద్ టౌన్, ఫిబ్రవరి25: చట్టసభల్లో బీసీలకు 50శాతం రిజర్వేషన్లు కల్పించాలని సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం జాతీయ అధ్యక్షుడు పంజాల జైహింద్‌గౌడ్ కోరారు. హుజూరాబాద్ మండలం పెద్దపాపయ్యపల్లిలో సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు పరిటాల రవి ఏర్పాటు చేసిన సర్వాయి పాపన్న విగ్రహాన్ని ఆదివారం ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో జై హింద్ గౌడ్ మాట్లాడుతూ, దేశంలో, రాష్ట్రంలో బహుజన రాజ్యం రావాలన్నారు. మహనీయుడు సర్వాయి పాపన్న చరిత్రను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలన్నారు. అనంతరం ఆయనను గ్రామ సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు. శ్రీనివాస్‌గౌడ్, మల్లేశంగౌడ్, కలర్ సత్తన్న, దశరథం, ఐలయ్య, సత్యంగౌడ్, ఎం శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు.

నందెల్లి మహిపాల్ అనుచరుడి అరెస్ట్

రాంనగర్, ఫిబ్రవరి 25: కొత్తపల్లిలో ఓ భూవివాదం కేసులో ఒలింపిక్ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు నందెల్లి మహిపాల్‌ను కరీంనగర్ రూరల్ పోలీసులు గత మంగళవారం అరెస్టు చేసి జైలుకు పంపారు. ఇదిలా ఉండగా, కొత్తపల్లి మండలం బద్దిపల్లి గ్రామానికి చెందిన నందెల్లి మహిపాల్ అనుచరుడు తాండ్ర సతీశ్ నందెల్లి మహిపాల్ అన్న యువసేన అనే వాట్సప్ గ్రూపులో అతని అరెస్టును ఉద్దేశించి ఎవరు కూడా బాధపడొద్దు.. 14 రోజుల తర్వాత మళ్లీ అన్న బయటకు వస్తాడు కదా, మహా మహా నాయకులు జైలులో ఉండి తమ కార్యకలాపాలు చేశారు.. ఎవరికి ఇవ్వాల్సిన రిటర్న్ గిఫ్టులు వారికి ఇచ్చేస్తాడు. ఎవరు కూడా ఆధైర్యపడొద్దు, సహనంతో ఉండండి. జయహో మహిపాల్ అన్న అని ఇతరులను రెచ్చగొట్టి, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా వ్యవహరించాడు. దీంతో గత గురువారం కరీంనగర్ టూ టౌన్ పోలీసులు తాండ్ర సతీశ్‌పై కేసు నమోదు చేసినట్లు టూ టౌన్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్ తెలిపారు. సోషల్ మీడియా వేదికలైన వాట్సాప్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, ట్విట్టర్లపై కరీంనగర్ పోలీసుల నిరంతర నిఘా కొనసాగుతున్నదని, అనుచిత పోస్టులు పెట్టిన వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

కరాటే పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

హుజూరాబాద్‌టౌన్, ఫిబ్రవరి25: గుంటూరులోని ఇండోర్ స్టేడియంలో ఆదివారం జరిగిన సౌత్ ఇండియా నేషనల్ కరాటే చాంపియన్ షిప్ పోటీల్లో పట్టణానికి చెందిన ఇద్దరు విద్యార్థులు ప్రతిభ చూపి బహుమతులు సాధించినట్లు కరాటే మాస్టర్ జలీల్ తెలిపారు. 11 ఏళ్ల విభాగం కటాస్‌లో ఎస్‌కే షాదుల్లాబాబా సిల్వర్, ఎనిమిది సంవత్సరాల విభాగం కటాస్‌లో మహ్మద్ లతీఫ్‌బాబా గోల్డ్ మెడల్స్ సాధించారని చెప్పారు. బహుమతులు సాధించిన విద్యార్థులతో పాటు వారికి శిక్షణ ఇచ్చిన కరాటే మాస్టర్ ఎస్‌కే జలీల్‌ను రిటైర్ ఎంఈవో జమదగ్ని, మార్కెట్ కమిటీ మాజీ సభ్యుడు మహ్మద్ ఖలీద్ హుస్సేన్, నాయకులు ఉప్పు శ్రీనివాస్‌పటేల్, మహ్మద్ అలీం, ఇప్పలపల్లి చంద్రశేఖర్, రాజేశ్ అభినందించి హర్షం వ్యక్తం చేశారు.

సీతారాముల కల్యాణం

కమాన్‌చౌరస్తా, ఫిబ్రవరి 25: అయోధ్యలోని సరయు నది ఒడ్డున లక్ష్మణ్ ఖిలా ఘాట్ వద్ద గల రామ మందిరంలో ఆదివారం సీతారాముల కల్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించారు. ఇక్కడ అంతర్జాతీయ శ్రీ కృష్ణ చైతన్య సమితి అధ్య